ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11-3-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వ్యవసాయ పనులను సులభతరం చేసేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించి, ఇందులో చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

2. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు

3. రేపటి నుంచి జరిగే రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

4. ఎస్ ఎల్ బీసీ సొరంగంలో చిక్కుకున్న ఏడుగురు కార్మికుల జాడ కోసం రోబోల సాయంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

వ్యవసాయం-తుమ్మం

రాష్ట్రంలో వ్యవసాయ పనులను సులభతరం చేసేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించాలని ఇందులో చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ రోజు హైదరాబాద్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యలయం నుంచి రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. రైతులు, అధికారులు, శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రైతు నేస్తంలో భాగంగా ఈ రోజు నుంచి రైతులు తమ పొలం నుంచి నేరుగా మాట్లాడే అవకాశం కల్పించినట్టు మంత్రి తెలిపారు. ప్రస్తుతమున్న పరిస్థితులలో నీటి ఎద్దడిని

తట్టుకోవడానికి రైతుల చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధన స్థావరం నుంచి  శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా వివరించారు.

పిఎన్

**ఖమ్మం-పొంగులేటి**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి  చెప్పారు. ఈ పథకం కింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేసిందని తెలిపారు. ఈ రోజు ఖమ్మం మున్నేరు వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల గురించి జిల్లా అధికారులతో మంత్రి  సమీక్ష సమావేశం నిర్వహించారు. , రానున్న వర్షాకాలంలోగా ఫౌండేషన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పైరా మండలంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనులను మంత్రి పర్యవేక్షించారు.

(PTC, Khammam)

**ASSEMBLY:**

రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి జరగనున్నాయి.  కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఈ సమావేశాలకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి.  గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి రోజు ఉభయ శాసన సభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రేపు సభా వ్యవహారాల సంఘం సమావేశం జరిగిన తర్వాత  బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగేదీ స్పష్టత వస్తుంది. మరిన్ని వివరాలు మా ఆకాశవాణి ప్రతినిధి అందిస్తున్నారు.

(వాయిస్ కాస్ట్)

సిరిసిల్ల-క్షయ రహిత గ్రామం

ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్  అభియాన్ లో భాగంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల క్షయ రహిత గ్రామంగా గుర్తింపు పొందిందని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అనిత తెలిపారు. ఈ కార్యక్రమంపై డాక్టర్ అనిత ఆకాశవాణికి మరిన్ని వివరాలు అందిస్తున్నారు.

(సౌండ్ బైట్ డాక్టర్ అనిత)

**పిటిసి, సిరిసిల్ల**

**ఎమ్మెల్సీ నామినేషన్ల పరిశీలన**

ఎమ్మెల్యే కోటా కింద రాష్ట్ర శాసన మండలిలో ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు నామినేషన్ల పరిశీలన జరుగుతోంది. ఈ ఐదు స్థానాల కోసం అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి, సీపీఐ పార్టీ నుంచి నెల్లికంటి సత్యం అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్రెడ్డికి నిన్నతమ నామినేషన్ పత్రాలను అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి దాసోజు శ్రవణ్ పోటీలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, చాలిక చంద్రశేఖర్, బోగ తిలక్ కూడా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 13వ తేదీవరకు గడువు ఉంది. అవసరమైతే ఈ ఐదు స్థానాలకు ఈ నెల 20న పోలింగ్ జరుగుతుంది. ఈ నెల 29న నలుగురు సిట్టింగ్ BRS ఎమ్మెల్సీలు, ఒక మజ్లిస్ ఎమ్మెల్సీ పదవీ విరమణ చేయనున్నందున ఖాళీలు ఏర్పడ్డాయి.

(ఎమ్ ఎస్ ఎల్)

యాదాద్రి-ఇందిరమ్మ ఇళ్లు

యాదాద్రి భువనగిరి జిల్లాలో  ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ  ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో

ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపికైన గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఎంపికైన ఇళ్లకు మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. మిగిలిన అన్ని గ్రామాలలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.

(పిటీసీ, నల్లగొండ జిల్లా)

కామారెడ్డి-ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం నాగారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు నిన్న సాయంత్రం భూమి పూజ చేశారు. ఇల్లు లేని పేదలు ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నేరవేర్చుకోవాలని సూచించారు.

( PTC - కామారెడ్డి )

SLBC అన్వేషణ

నాగర్ కర్నూల్ జిల్లా దోమల పెంట వద్ద  SLBC సొరంగంలో ఈరోజు 18వ రోజు సహాయక చర్యలుకొనసాగుతున్నాయి. సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఏడు మంది కోసం అన్వేషణ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు రోజుల నుండి రోబో బృందం సొరంగంలో సహాయక చర్యలు చేపడుతుంది. ఈ ఉదయం అన్వి రోబో బృందం సభ్యులు సొరంగంలోకి వెళ్లారు. వీరితో పాటు వివిధ కంపెనీలకు చెందిన 11 సహాయ బృందాలు నిరంతరాయంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. ఈరోజు మొదటి షిఫ్ట్ లో 110 మంది సొరంగంలోకి లోకో ట్రైన్ సహాయం ద్వారా వెళ్లారు. అనుమానిత ప్రదేశంలో వీళ్లు

తవ్వకాలు జరపనున్నారు. ఈ సహాయక చర్యలను రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావ సంతోష్, పోలీసు సూపరింటెండెంట్ రఘునాథ్ గైక్వాడ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూన్నారు.

పీటీసీ నాగర్ కర్నూల్

**ఆసిఫాబాద్- ప్రాజెక్టులు సిపిఎం**

ఆసిఫాబాద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి కాలువలు నిర్మించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యుడు బండారి రవికుమార్ డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలన్నారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. వార్ధా నదిపై ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

సౌండ్ బైట్ ... బండారి

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

జగిత్యాల-క్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

జగిత్యాల జిల్లా - ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ రోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 12 రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ సాయంత్రం గోధూళి ముహూర్తం లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుష్పవేదిక పై స్వామివారికి కళ్యాణం నిర్వహిస్తారు. దీనిపై మరిన్ని వివరాలు అందిస్తున్న మా ఆకాశవాణి ప్రతినిధి మహదేవ్ శర్మ....

బైట్

(జగిత్యాల జిల్లా పిటిసి)